# పాపం సరోజ

చదలవాడ రత్నకుమారి

**శ్రీకాంత్‌కి కొత్తగా పెండ్లయింది ముహూర్తం కుదరక వాళ్ళిద్దర్నీ ఒకటి చేయలేదు పెద్దవాళ్ళు అందుకూ అతని పాట్లు. నాలుగురోజులు ఎంతో కష్టపడి సిగరెట్లమీద సిగరెట్లు కాల్చేసి ఎన్నో కాగితాల్ని పాడుచేసి పదిపేజీల ప్రేమలేఖను తయారుచేశాడు శ్రీకాంత్.**

అప్పటికి ఆరుసార్లు ఆరుబయటకు వచ్చి వుంటాడు శ్రీకాంత్.

పున్నమి జాబిలి చల్లని వెన్నెలను చిలకరిస్తున్నాడు.

మల్లెపందిరినుండి తేలితేలి వస్తున్న మత్తైన సువాసనలను ఆఘ్రాణిస్తూ అప్పటికి వెయ్యోసారి తిట్టుకునుంటాడు. వెధవ ఆచారాలూ, వెధవ సెంటిమెంట్లూ.

వెన్నెల రాత్రి వృధాగా గడిచిపోతోంది.

అతని వేడి నిట్టూర్పులు పరిసరాల్ని కూడా కరిగించివేశాయి.

వెన్నెలలో స్నానం చేస్తున్న వూరు విశ్శబ్దంగా, భర్త పరిష్వంగంలో తన్మయంగా కళ్ళు మూసుకున్న భార్యలా కనిపిస్తోందతనికి.

అసలు ప్రకృతే ఎవరి ఒడిలోనో పరవశించి నిద్రపోతున్నట్లనిపిస్తోంది.

వెన్నెల కాంతికి తళతళ మెరుస్తున్న కొబ్బరి ఆకులూ, ఎవరికో సందేశం మోసుకుపోతున్న చిరుగాలీ ఓహ్....అతని మనసూ, తనువూ ఆగనంటోంది. అల్లరి చేస్తోంది.

నెమ్మదిగా మళ్ళీ లోపలకి వచ్చాడు.

సరోజ పడుకున్న గదిలోనుండి గురక పెడుతున్న శబ్దం వినిపిస్తోంది. మెల్లగా కిటికీలోనుండి లోపలికి తొంగిచూశాడు.

అమ్మ పక్కలో ఆదమరచి పసిపాపలా నిద్రపోతోంది సరోజ. అతనికి ఉక్రోషం ముంచుకొచ్చింది. ఎంత నిశ్చింతగా నిద్రపోతోంది కసిగా పళ్ళు నూరుకున్నాడు. బైటకొచ్చి మట్టి గడ్డల్ని ఏరుకుని కిటికీలోనుండి తిన్నగా సరోజకు తగిలేలా రాయి విసిరేడు. సూటిగా వెళ్ళి ఆమె బుగ్గను తాకిందా రాయి. అయినా లేవలేదు. మరోసారి విసిరేడు. ఊహుం మరోసారి....మరోసారి విసుగొచ్చేవరకూ విసిరేడు.

మెలకువగావుండి నిద్ర నటించేవారిని ఎవరు లేపగలరు?

'అమ్మా మహాతల్లీ! నీవు కుంభకర్ణుడి చెల్లెలివి', విసుక్కుంటూ మళ్ళీ గడ్డల్ని ఏరుకొచ్చాడు. ఆమెపైన మళ్ళీ దాడి ప్రారంభమయింది.

ఒకటి రెండు అత్తగారికి తగిలాయి. ఆవిడ తక్కున లేచి కూర్చుంది ఇల్లంతా మట్టిగడ్డలే! ఆవిడ నిద్ర బుర్రకి అర్థం చేసుకోవడానికి ఐదు నిమిషాలు పట్టింది. కిటికీలో కంగారుగా పక్కకు తప్పుకుంటున్న అల్లుడు కనిపించాడు. ముసిముసిగా నవ్వుకుంటూ కూతురి చేయి పట్టుకుని మరీ పడుకుంది.

'నా పాట్లు పగవాడికూడా వద్దురా భగవంతుడా!' అనుకుంటూ ఉసూరుమని తన గదిలోకి వచ్చాడు. నిద్రెలా పడుతుంది. తెల్లవార్లూ సరోజను గుర్తుచేసుకుంటూ, మనసులోనే ఏడ్చుకుంటూ, తిట్టుకుంటూ గడిపేశాడు.

తెల్లవారింది. కాలకృత్యాలు ముగించుకుని కాఫీతో వచ్చే సరోజను ఏంచేయాలో ఊహిస్తూవుండగానే వచ్చింది. చిన్నమరదలు వల్లి కాఫీ కప్పుతో.

ఎక్కడలేని నీరసం వచ్చేసింది శ్రీకాంత్‌కు.

"నువ్వు తెచ్చావేం?" చిరాకును మనసులోనే అణిచిపెట్టుకుని నవ్వు పులుముకున్నాడు

"ఏం బావగారూ నేను తేకూడదా?" కొంటె నవ్వును దాచుకుంటూ అడిగింది వల్లి.

"తేకూడదని కాదుగానీ, నీకెందుకూ అనవసరమైన శ్రమ. మీ అక్క ఏమైంది?" కాఫీ చేదుగా వున్నట్లనిపించిందతనికి.

"అక్కకు బోల్డన్ని పనులు"

'మొగుడికన్నా ఎక్కువా?' అక్కసుగా అనుకుని, "నీకు లేవా?" ఏడవలేక ఓ చవట నవ్వు నవ్వాడు.

"నాకూవున్నాయి. కొత్త అల్లుడివి నీకెన్ని మర్యాదలుచేయాలి. ఒక్కక్షణం తీరికలేదు మాకు. చాలా బిజీగావున్నాము" హడావిడిగా వెళ్ళిపోయింది.

'మర్యాదలు మర్యాదలు' సణుక్కున్నాడు.

"బావా! తలస్నానంచేద్దువురా బాత్రూంలో నీళ్ళుపెట్టేసింది అక్క"

"అమ్మయ్య సరోజ తనతలపైన కుంకుడురసం పోస్తుంది. ఎంచక్కా...." ఊహాలోకంలోకివెళిన అతను చిన్నమరదలు పెట్టిన గావుకేకకు ఈలోకంలోకివచ్చాడు.

"త్వరగా రాబావా! నీళ్ళు చల్లారిపోతున్నాయి" అంటూ.

టవల్ చుట్టుకునివెళ్ళి దర్జాగా స్టూలుపైన కూర్చుని సరోజ రాకకోసం ఎదురుచూస్తున్న అతనికి గిన్నెతో వల్లి కనిపించింది.

"మీ అక్కేమైంది" కసురుకున్నట్టుగా

ఏమీఅనకుండా కనీసం బ్రతిమాలకుండా వెళ్ళిపోయింది వల్లి.

మండుతున్న కళ్ళతో, మండుతున్న మనసుతో అనుకున్నాడు "జన్మలో.... వచ్చేజన్మలోనైనా మరదళ్ళులేని కుటుంబంలోకి అల్లుడిగా పంపించు దేవుడా!"

కనీసం భోజనాలదగ్గరైనా కనిపిస్తుందేమో ఆమెనుగురించే ఆలోచిస్తూ గారెలు తినేశాడు, కనిపించలేదు.



అన్నాడు. ఈసారిమాత్రం విసుగును దాచుకోలేకపోయాడు.

"దానికి కుంకుడురసం పోసేఅలవాటులేదు బావా! నన్ను పంపించింది"

"అవసరంలేదులే! నేను పోసుకుంటాను" విసురుగా అన్నాడు.

మరదళ్ళు పకపకా నవ్వుతుంటే ఈలోకం లోకివచ్చాడు.

"గారెలు.........గారెలు" పొట్ట పట్టుకుని నవ్వుతున్నారు.

అయోమయంగా చూశాడు.

"కోడిగుడ్లు పెంకులువేసి నీకోసం స్పెషలుగాచేసిన గారెలు ఎలావున్నాయి బావా?"

తడబడి తెల్లమొహంవేశాడు. అతనికి సమయానికి ఏమాటా అందలేదు

"పకోడి అయినుందామా బావా?"

"అలాగే."

కనికరించినట్లుగా అప్పడిచ్చింది సరోజ. నలుగురూ కూర్చున్నారు. అతనిదగ్గరే అప్పడు తీసుకుని అందిసాగారు. అతని మనసుతోపాటు కళ్ళుకూడా సరోజపైననే వున్నాయి. బల్ల క్రిందినుండి మెల్లిగా కాలుతొక్కాడు

"అబ్బా! ఇది అక్క కాలు కాదుబావా! నాది" ఏడుపుముఖంపెట్టింది పెద్దమరదలు శ్రీలత.

చిన్నమరదలు కిసుక్కున నవ్వి "పచ్చదయ్యిందా బావా! అక్కోయ్ జాగ్రత్త" అని హెచ్చరికకూడా చేసేసింది.

ముఖం గంటుపెట్టుకుని చేసేదేంలేక ఒద్దికగా కూర్చున్నాడు. అతనిదగ్గరే అప్పడుతీసుకుని అతని చేతుల్ని తాకేసి అప్పడుపెడతామన్నారు.

అతనికి పట్టుదలపెరిగింది. సూట్‌కేసులో దట్టులుతీసుకుని మళ్ళీకూర్చున్నాడు.

సరోజ ఓరచూపు అతన్ని ఓడిపోయేలా చేసింది. మళ్ళీసాహసించలేదు. వెళ్ళిపోతున్న సరోజను గుసగుసగా అడిగాడు "సినిమాకు వెళదామని"

నరేనని తలవూపి వెళ్ళిపోయింది. అతని మనసు ఆనందంతో గంతులేసింది.

చీరకట్టుకుని బైటకువచ్చిన భార్యను రెప్ప వాల్చక చూస్తుండగానే మరదళ్ళు ప్రత్యక్షమయ్యారు. "అక్కా! మేంకూడా రెడీ!" అంటూ.

క్రిందపడి ఏడవాలనే పిచ్చికోరికను అతి ప్రయత్నంమీద ఆపుకున్నాడు. "రిక్షాలో వెళదాం" ఎంచగ్గా సరోజప్రక్కన కూర్చుని వెళ్ళొచ్చుని ఆశపడ్డాడు.

"ఎందుకు బావా! డబ్బులు దండగ. నడిచే వెళదాం సినిమాహాలు దగ్గరే:"

పీతబ్బులు ఖర్చుపెట్టించడం మాకేమాత్రం ఇష్టంలేదన్నట్లుగా ముఖంపెట్టారు. హాల్లోనూ అంతే! అతనొచివర, సరోజ ఆచివర. మధ్యలో మరదళ్ళు. బిగుసుకుపోయి కూర్చున్నాడు. సినిమా చూడలేదు. తెరపైన మరదళ్ళు కనిపించారతనికి. గట్టిగా కళ్ళుమూసుకుని కూర్చున్నాడు.


వాళ్ళు జోక్స్ కట్‌చేసుకుని నవ్వుకుంటున్నారు.

ఆ రాత్రికూడా అతనికి శివరాత్రి జాగారణ అయింది. ఇల్లంతా తిరగడం, భార్య గదిలోకి తొంగిచూడటం పనిపోయింది.

త్రినిచేట్లామని ఓసాయి విసిరితే సరోజకు తగిలి చటుక్కున లేచి కూర్చుంది. కిటికీలో వున్న తలను చూసి భర్త అని [illegible] "దొంగ....దొంగ అని కేకేసింది.

ఇంట్లోవాళ్ళు, వక్కింటాళ్ళు పరుగెత్తుకొచ్చారు. బిక్కచచ్చిపోయాడు శ్రీకాంత్.

కొత్త అల్లుడిపాట్లు అర్థంచేసుకుని నవ్వుకుంటూ వెళ్ళిపోయారు.





మోసం

"ఛీ....ఛీ....ప్రజల్లో దగా, మోసం పెరిగిపోతోంది. ఇవాళ నాకెవడో దొంగ నోటు అంటగట్టాడు....వెధవ...." విసుగ్గా అన్నాడు పరంధామయ్య, భార్యతితో.

"అహా....అయితే....ఆ నోటు ఏదీ?" అడిగింది పార్వతి.

"ఇంకా ఎక్కడుంది, ఓ హోటల్లో మార్చేశాడు...." చెప్పాడు పరంధామయ్య.

—పి. సుబ్బారావు (విజయనగరం)

అలా జరిగిపోయిందా రాత్రి.

రాత్రి జరిగిన సంఘటనా, అతని అవస్థలూ చెప్పుకుని అక్కచెల్లెళ్ళు నవ్వుకున్నారు. అది విన్న అతనికి ఏడుపొచ్చింది. చాటుగా ఏడ్చేసాడు కూడా!

"ఒరేయ్ శ్రీకాంత్! పెండ్లి ఆయికూడా నీకెన్ని అవస్థలురా" అని జాలి పడుతున్నారు. మామిడిచ్చిన టిఫిను తిని, కాఫీ తాగి, సిగరెట్ త్రాగుతూ బైటకొచ్చాడు.

వరండాలో చిన్న మరదలు కూర్చుని సీరియస్‌గా ఆంధ్రభూమి చదువుకుంటోంది. ఏం మాట అంటుందో ఏం పాడో! వెనక్కి తిరిగి లోపలికి పోబోయాడు.

పుస్తకంలోనుండి తలెత్తి "కూర్చో బావా" అని మర్యాద చేసింది.

'ఎంతయినా కొత్తఅల్లుడ్ని కదా! మర్యాద చేయక ఏం చేస్తారులే' అనుకుంటూ అక్కడే వున్న పడక కుర్చీలో కూర్చున్నాడో లేదో.... అతని కేకకు ఇంట్లో వాళ్ళందరూ పరుగెత్తుకొచ్చారు.

కుర్చీ కర్రతీసి బుద్ధిమంతురాలిలా మర్యాద చేసిన వల్లి కిసుక్కున నవ్వేసింది.

అతను చురచుర చూసేసరికి "ఇందులో జోక్స్ చాలా బాగున్నాయి బావా" అంది నవ్వుతూనే. 'నువ్వు పడినందుకు నవ్వలేదులే' అన్నట్లుగా.

అత్తగారు కూడా పైటకొంగును అడ్డుపెట్టుకుని నవ్వునాపుకుంటూ "ఏమిటా చిలిపితనం తప్పుకాదూ" అంటూ మందలించింది.



### సిగార్

అప్పారావుకి పూటుదిండా అప్పు లున్నాయి. అప్పులవాళ్ళు ఇంటికి వచ్చి పీక్కుని వేధిస్తున్నారు. ఈ విషయం గ్రహించాడు వంటవాడు పుల్లయ్య.

అప్పారావు ఇంట్లో లేడని వాళ్ళకి అబద్ధం చెప్పుతాడు. కొందరు నమ్మ లేదు— వాళ్ళని నమ్మించడానికో ట్రిక్ చేశాడు పుల్లయ్య.

అప్పారావు కాల్చే ఖరీదైన సిగార్ని దర్జాగా కాలుస్తూ "ఇంటింగా లేరండి...." అనేవాడు. అంతే. అప్పులవాళ్ళు నమ్మే వారు.

—కిరణ్ (హైద్రాబాద్)

"పరవాలేదు లెండి" ఏడవలేక నవ్వి లేప బోయి మళ్ళీ పడ్డాడు.

ఈ సారి భార్యకూడా నవ్వేసింది. చేయి అందిస్తుంది కదా అని ఆశపడ్డాడు. ఎలాగో తంటాలుపడి లేచాడు. నడుం కలుక్కుమంది,

బాగానే దెబ్బ తగిలినట్లుంది. నొప్పిని ముఖంలో కనపించనీయకుండా అనవసరంగా నవ్వాడు.

అతని ముఖంచూసి మరోసారి నవ్వేశారు అందరూ.

"ఏం బావా! పాపం బాగా దెబ్బతగిలిందా? మాలాటి మరదళ్ళు ఉన్న ఇంట్లో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇందాక కుక్కను కొటడానికి కర్రను తీశాను. మరిచిపోయుంటా" అని మళ్ళీ కిసుక్కున నవ్వింది.

కారం రాసుకున్నటు చూశాడు.

ఆ మరదలు భూమిలోకి తలదూర్చి ఉండి ఉండి కిసుక్కున నవ్వి జోక్స్ చదువుతున్నట్లుగా ముఖం పెట్టడం అతనక్కడ రెండు రోజులు కూడా ఉండలేకపోయాడు.

పండగ వెళ్ళిన మర్నాడే పరార్.

శ్రీకాంత్‌కి కొత్తగా పెండ్లయింది. ముహూర్తం కుదరక వాళ్ళిద్దర్నీ ఒకటి చేయ లేదు పెద్దవాళ్ళు. అందుకూ అతని పాట్లు.

నాలుగురోజులు ఎంతో కష్టపడి సిగరెట్ల మీద సిగరెట్లు కాల్చేసి. ఎన్నో కాగితాల్ని పాడుచేసి పది పేజీల ప్రేమలేఖను తయారు చేశాడు శ్రీకాంత్.

ఒకటికి రెండు సార్లు చదువుకుని బాగానే ఉందనుకుని పోస్టుచేసి గుండెల్నిండా ఊపిరి పీల్చుకున్నాడు.

వెన్నెలగురించీ, మల్లెపూల గురించీ తను పడుతున్న ఆవేదననూ ఎంతో చక్కగా వివరించాలనుకున్నాడు. చాలా ఘనంగా వ్రాశాననుకున్నాడు.

వారంరోజుల పాటు పోస్టుమాన్ రాకకోసం ఎదురు చూసీ చూసీ విసిగిపోతున్న తరుణంలో వచ్చాడు పోస్‌మాన్ నవ్వు పులుముకుని. (దసరా మామూలు ఎక్కువిచ్చాడులెండి. అందుకు).

వణుకుతున్న చేతుల్తో చింపాడతను. నాలుగుసార్లు ముఖం తుడుచుకుని, ఆరుసార్లు మంచినీళ్ళు తాగిన తరువాత చదవడటమొదలు పెట్టాడు.

"పూజ్యులైన శ్రీవారి పాదపద్మములకు.

మీ చరణదాసి సరోజ భక్తి ప్రపత్తులతో వ్రాయునది ఏమనగా, ఇచట అంతా క్షేమము. మీరునూ క్షేమమని తలంచెదను. మీరు వ్రాసిన పది పేజీల ప్రేమలేఖ అందింది. ముందుగా మా చెల్లెళ్ళు చదివేశారు. అలా ఎప్పుడూ వ్రాయకండి. ఛీ... ఛీ సంసార్లు అలా వ్రాసు కోరు. ఎంచక్కా సంసారపక్షంగా వ్రాయండి.

ఇట్లు

మీ పాదదాసి

సరోజ.

ఎవరూ లేరు కనుక అతను క్రింద కూల బడిపోయాడు. చదువుకుంది కదా అని చేసుకుంటే ఇలా వ్రాసిందేమిటి?

కనిపించిన స్నేహితులందరికీ (పెండ్లి కాని వారికి) చెప్పేశాడు. "మరదళ్ళు ఉన్న ఇండ్లకి అల్లుడిగా వెళ్ళొద్దని."

వాళ్ళు నవ్వేసి సంగతికనుక్కుని "ఏదైనా తనమే అంటుక్కారిణమని" తేల్చేశారు. అలాగే అంటుంది లెమ్మని మళ్ళీ నాలుగు రోజులు కష్టపడి ఇంకో ప్రేమలేఖను పోస్టు చేశాడు.

వారం రోజులకు రిప్లయివచ్చింది. సంసార పక్షంగా వ్రాయమంటూ.

అతనికి విసుగొచ్చేసింది.

తన దురదృష్టాన్ని నిందించుకుంటున్న అతనికి ఆ మర్నాడే ఇంకో లెటర్ వచ్చింది.

ఆనందంతో మూర్ఛపోయినంత పనిచేశాడు. అతన్ని ఊరిస్తూ. కవ్విస్తూ సరోజను ఎప్పు డెప్పుడు కలుసుకుంటానా అనుకునేలా లెటర్ వ్రాసింది. ఎవరో కాదు మన సరోజ.

ఇద్దరి మధ్యా ఉత్తరాలు సాగుతున్నాయి. రాయబారాలూ అందిస్తున్నాయి.

ఓ రోజు—

అతన్ని ఆనందంలో ముంచెత్తుతూ అత్తారింటి దగ్గర్నుంచి శుభవార్తను మోసుకొచ్చింది లెటర్. మంచిరోజు కుదిరింది రమ్మంటూ మామగారు వ్రాసిన లెటర్ అది.

ఆఫీసర్ సెలవివ్వనంటే కాళ్ళు పట్టుకుని బతిమాలి (ఎవరూ చూడకుండా) లీవ్ గ్రాంట్ చేయించుకున్నాడు మూడురోజులు.

హుషారుగా స్వప్నలోకంలో విహరిస్తూ సరోజ వాళ్ళ ఊరు వచ్చాడు.

మరదళ్ళు చాలా బుద్ధిగా వ్యవహరించి. మర్యాద చేశారారోజు.

ఎంతో అందంగా. పోటీలుపడి మరీఅలంకరించారు గదిని-

ఏదో సినిమాలో హీరోను ఊహ చేసుకుంటూ ఆతృతగా నిరీక్షిస్తున్నాడు శ్రీకాంత్-



పదయింది— పదకొండయింది. అబ్బబ్బ రాత్రంతా గడిచిపోతోంది. ఇంకెప్పుడూ అని విసుక్కున్నాడు.

కొద్దిసేపటికి చావుకబురును చల్లగా చేరేసింది అత్తగారు. 'అమ్మాయి ఇంట్లోలేదు నాయనా!" అంటూ.

ఆ మర్నాడు వుసూరుమంటూ వెడుతున్న శ్రీకాంత్‌ను వెనుకనుండే చూసి నవ్వుకుంది సరోజ.

స్నేహితురాలి మాటలు గుర్తుకొచ్చాయి.

"పెండ్లిఅయిన తరువాత దూరంగా ఉంటే భలే థ్రిల్లింగ్‌గా ఉంటుందే! ఆ తరువాత కలయిక చాలా బావుంటుంది నేనైతే ఆయన్ని భలే ఏడ్పించా! నీవూ అలాగే చెయ్యి." అమలుపరిచింది సరోజ.

ఫలితంగా రాత్రి ఇంట్లో లేదు.

శ్రీకాంత్ దగ్గర్నుంచి లెటర్స్ వస్తున్నాయి "ఇక్కడ నాకు హోటల్ భోజనం పడటం లేదంటూ."

తీసుకెళదామనివస్తే సరోజకు ఆరోగ్యం బాగోలేదు. (ఎందుకు బాగోలేదంటే అవింతా స్నేహితురాలి మాటల ప్రభావం)

శ్రీకాంత్ నిగ్రహానికి నిజంగానే పరీక్ష ఎదురైంది.

పెండ్లి అయి ఆరు నెలలయింది. భార్య స్పర్శ అంటే ఎరుగడు. నిద్రపట్టక రోజు సెకండ్ షోకి వెళ్తున్నాడు. ఓ చికటి సందులో ఎవరో నిలబడి పిలుస్తుంటే వెళ్ళాడు.

"వస్తారా?"

అయోమయంగా చూస్తూ "ఎందుకూ?" అన్నాడు.

"అందుకే...వస్తారా? ముప్పై రూపాయలు చాలు" వెకిలిగా నవ్వింది. ఇంతకుముందు చూసిన ఇంగ్లీషు సినిమా ప్రభావం బాగా పని చేసింది. ఆ అమ్మాయిని పరీక్షగా చూశాడు. బాగానే ఉందనిపించింది. వయసు చేస్తోంది అల్లరి. దాన్ని సముదాయించుకోలేక వెళ్ళాడు. వేడి చల్లార్చుకున్నాడు. అతనికి అలవాటై పోయింది.



**నవల**

సుందర్రావు ఓ బరువైన నవల రాసి పత్రిక్కి పంపాడు.

పది రోజుల తరువాత సుందర్రావు పేర పదిరూపాయల ఎమ్ వో వచ్చింది. మనియార్డర్ కూపన్ మీద ఇలావుంది.

"మీరు పంపిన నవలని తూకానికి అమ్మగా వచ్చిన డబ్బు ఇది. దయచేసి ఇకమీదట నవలలు రాయవద్దు"

—జి. ఎస్. శర్మ (అమలాపురం)

మునుపటిలా వేడిగా వ్రాయకుండా ముక్తసరిగా వ్రాస్తున్న భర్త షిదో ఐపోతున్నాడనీ, తనకు కాకుండా పోతున్నాడనీ, అనిపించింది సరోజకు.

ఆమె ఆడ మనసు ఇంక ఆగనంది.

అనుకోకుండా అతనికి కనుపించి, తరింప చేయాలనిపించింది. తనను హఠాత్తుగా చూసి అతను ఎలా ఆనందపడిపోతాడో, ఏమేం చేస్తాడో వూహించుకుంటూ, మధురోహల్లో మునిగి తేలుతూ ఓ తెల్లవారు ఝామున దిగింది. స్నేహితురాలి పెండ్లి అని ఇంట్లో చెప్పింది.

ఇల్లు కనుక్కోవడం పెద్ద కష్టం కాలేదు.

తలుపు తట్టబోయిన ఆమె ఆగిపోయింది.

లోపల్నుండి మాటలు వినవస్తున్నాయి. కిలకిలా నవ్వులు....

సరోజ గుండె దడదడలాడింది.

కొంపదీసి.... ఆమె ఆలోచనలు ముందుకు సాగలేదు. కిటికీలోనుండి లోపలికి తొంగి చూసిన ఆమె నిర్విణ్ణురాలైంది. లోపలి దృశ్యం.... తనభర్త కౌగిట్లో ఎవతో!

ఆమెకు అర్థమైపోయింది అంతా! ప్రపంచం గిర్రున తిరిగింది.

చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుని ప్రయోజనం ఏమిటి. అసలు తప్పు ఎవరిది? పెండ్లి అయిన తరువాత నిగ్రహంగా వుండలేని అతనిదా? లేక స్నేహితురాలి మాటల్ని పట్టుకుని....ఏదోవూహించుకుని చివరకు....

పాపం సరోజ.

*


స్క్రీన్ ఆర్ట్స్
ఉగాది కార్డులు
బాపు రమణీయ రూపకల్పన



వినియోగదారులకు సెట్‌లు

| | | |
|---|---|---|
| బాపుసెట్ (5 కార్డులు) | రు. | 9-00 |
| బాపుడబుల్ సెట్ (10 కార్డులు) | రు. | 16-00 |
| ఎస్సార్టెడ్ సెట్ (6 కార్డులు) | రు. | 8-00 |
| ఉగాదిసెట్ (11 కార్డులు) | రు. | 15-00 |

డీలర్లకు సెట్‌ల సౌకర్యం

| | | |
|---|---|---|
| బాపుసెట్ 60 కార్డులు | రు. | 65-00 |
| ఎస్సార్టెడ్ సెట్ 72 కార్డులు | రు. | 65-00 |
| ఉగాదిసెట్ 132 కార్డులు | రు. | 120-00 |

మనియార్డర్‌గాని, పోస్టల్ ఆర్డర్‌లుగాని మాత్రమే పంపాలి. ఇతరమేమీ అంగీకరించబడవు. వి.పి.పి. లేదు.

**Cards Crafts Classics**
12-E Byramjung Bhahadur Lane
PostBox No. 2421 Madras-600002

SA-SUC/82-7